VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 7
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
శనివారం 10 మే 2025

# దేశమంతా మోదీ వెంటే!

● 140 కోట్లు మంది జైహింద్ నినాదాలు ● ప్రధాని, రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా,జయ శంకర్, దోవల్, త్రివిధ దళాలు టీమ్ వర్క్ ● పాక్ గజ గజ







దేశ ప్రజలు ఎలాంటి నాయకుడిని .. ఎలా ఉండాలని కోరుకున్నా రో..... ప్రజల గుండె కు గాయం అయితే ఎలా ప్రతిస్పందన ఉంటుందో ....దేశం కోసం ఆలోచించే నాయకుడు వుంటే ఆ దేశం గౌరవ,ప్రతిష్టలు ఎలా ఉంటాయో ....ప్రపంచం అంతా ఎలా గౌరవిస్తుంధో ... మాటల్లో కాదు..ఆపరేషన్ సింధూర్ పేరుతో చేతల్లో చేసి దేశ ప్రజలకు చూపిస్తున్న ప్రధాని మోదీ గురించి చెప్పడానికి మాటలు చాలవు. దేశం కోసమే పుట్టాడు.అందుకే దేశంలో ప్రతి పౌరుడు నోట జైహింద్..జై మోదీ... జై భారత్....అంటూ నినాదాలు .మరో వైపు దేశం గర్వించేలా పాక్ ను వణికిస్తున్న త్రివిధ దళాలు సాహసోపేతానికి సెల్యూట్ చేస్తున్న దేశ ప్రజలు.దుస్సాహసానికి ఒడిగట్టిన పాక్ 4 రాష్ట్రాల్లో 24 ప్రాంతాల్లో వందల సంఖ్యలో 200 నిమిషాలు డ్రోన్ లు , మిసైల్స్ పంపి భారత్ పౌరుల ప్రాణాలు తీసే కుటిల యత్నాన్ని భారత్ ఆర్మీ %ం%బి400 తో సమర్ధవంతంగా తిప్పికొట్టింది.దేశ నాయకుడు ప్రధాని మోదీ అద్భుత నాయకత్వంలో రాజ్ నాథ్ సింగ్, అమిత్ షా, జయ శంకర్, దోవల్,త్రివిధ దళాలు టీమ్ వర్క్ తో పాక్ ను కకావికలం చేస్తున్న తీరుకు దేశ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.140 కోట్లు భారత్ ప్రజలు మోదీ వెంటే మేము.. త్రివిధ దళాలకు సెల్యూట్..అంటూ సంఘీభావం ప్రకటిస్తున్నారు.యుద్ధ నీతి , యుద్ధ వ్యూహం తో టెర్రరిస్టు క్యాంపుల్ని,పాక్ లో కీలకమైన పోర్టుల్ని మాత్రమే టార్గెట్ చేస్తూ దూసుకెళ్తున్న భారత్ అక్కడి పౌరులకు ఎటువంటి నష్టం లేకుండా యుద్ధం చేస్తున్న తీరు ప్రపంచ మొత్తం ముక్కున వేలేసుకుంటున్న పరిస్థితి.అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన వ్యవస్థలు భారత్ పౌరులకు రక్షణ కవచాలుగా నిలుస్తున్నాయి.టెర్రరిస్టుల్ని రక్షించడం కోసం దేశ ప్రజల్ని ,దేశాన్ని సర్వ నాశనం చేస్తున్న పాక్ వైఖరి ప్రపంచం అంతా గమనిస్తోంది.టెర్రరిస్టుల,ఆర్మీ ఒక్కటే అంటూ పాక్ సందేశం ఇచ్చింది.ఇలాంటి దేశాన్ని మ్యాప్ లో లేకుండా చేయాలన్న అభిప్రాయం దేశ వ్యాప్తంగా వినిపిస్తోంది.మీసం మెలేస్తూ ..సింహ గర్జన చేస్తున్న త్రివిధ దళాలు పాక్ అంతు చూసే వరకూ వదలమని స్పష్టం చేస్తున్నట్లు సమచారం.పొరపడిందా..భ్రమపడిందా...పాపం పండిందా .. తెలియదు కానీ భారత్ ను తక్కువ చేస్తూ రెచ్చగొట్టిన పాక్ భారత్ వైపు చూడాలంటే గజ గజ వణికేలా బుద్ధి చెప్పాలని త్రివిధ దళాలు దూసుకెళ్తున్నాయి. భారత్ ఆర్మీ నీ ఎదుర్కోలేక మన దేశ సరిహద్దు గ్రామాల ప్రజలు మీద దాడులు చేస్తున్న పాక్ ను భారత్ ఆర్మీ సమర్థవంతంగా తిప్పికొడుతోంది.ఆయా గ్రామాల ప్రజలు కూడా భయం లేకుండా జై భారత్ అంటూ దేశ భక్తి చాటుతున్నారు.

**మూడు ముక్కలు గా పాక్?** భారత్ తో చెలగాటం ఆడితే ఎలా ఉంటుందో పాక్ తో పాటు ప్రపంచానికి అర్థం అయ్యేలా ఆపరేషన్ సింధూర్ సాగుతోంది. భారత్ దాడులు ఒకవైపు, బలుచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ మాకు ప్రత్యేక దేశం కావాలని తిరుగుబాటు మరో వైపు, మరో ప్రాంతంలో మాకు ప్రత్యేక దేశం కావాలని తిరుగుబాటు,పాక్ పౌరులు నిరసనలు , ఆర్థిక సంక్షోభం,పాక్ ఆర్మీలో విబేధాలు,...ఇలా ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాక్ దిక్కు తోచని స్థితిలో ఉంది.తీవ్రవాదాన్ని పెంచి పోషించిన పాపానికి ప్రధాని తో పాటు పాక్ పెద్దలు బంకర్ లో దాక్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది.ఎవరు చేసిన పాపం వారికే చుట్టుకుంటుంది.విషం చిమ్మే టెర్రరిస్టు ల్ని పెంచిన పాక్ అదే టెర్రరిస్టుల వలన నాశనం అయ్యే పరిస్థితి.గత వారం రోజుల్లో భారత్ ఆర్మీ 21 మంది టెర్రరిస్టుల్ని హతం చేసింది. జైషే మహమ్మద్ చీఫ్ మసూర్ ,కుటుంబ సభ్యులు,అనుచరులు హతం అయ్యారు.



**మనోహర్ పారికర్ ను గుర్తుచేసుకున్న దేశం..** పాక్ ప్రయోగిస్తున్న డ్రోన్ లు ,యుద్ధ విమానాలు, మిస్సైల్స్ ను గాల్లోనే నిర్వీర్యం చేస్తూ దాడుల్ని సమర్థవంతంగా తిప్పికొడుతున్న S -400 రష్యా నుంచి కొనుగోలు చేయడానికి మాజీ రక్షణ మంత్రి మనోహర్ పారికర్ ప్రోద్భలమే కారణం.వీటి కొనుగోలుకు చాలా సంవత్సరాలు పట్టింది.వలన దేశంలో పౌరుల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా సేఫ్ జోన్ లో ఉంటున్నారు.

**అమెరికా, ఇజ్రాయిల్ లో సంబరాలు....** ఆపరేషన్ సింధూర్ ను అభినందిస్తూ అమెరికా, ఇజ్రాయిల్ లో సంబరాలు చేసుకుంటున్నారు.ఒకప్పుడు టెర్రరిస్టు లకు వ్యతిరేకంగా వార్తలు రాసిన డానియల్ ఫెర్రల్ అనే జర్నలిస్ట్ ను తల నరికి అత్యంత పాశవికంగా హతమార్చిన టెర్రరిస్టు రవూఫ్ అజర్ ను భారత్ ఆర్మీ హతమార్చింది.మరణించిన జర్నలిస్ట్ కుమారుడు దుర్మార్గుడిని భారత్ చంపింది నీ... నా తండ్రి నేడు బ్రతుకుంటే ఎంతో ఆనందపడేవారని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.చనిపోయిన జర్నలిస్ట్ ఇజ్రాయిల్ దేశస్తుడు.అతను అమెరికా కు చెందిన వాల్ స్ట్రీట్ జర్నల్ పత్రికలో చేశారు
అప్పట్లో ఈ టెర్రరిస్టు ను పట్టుకునేందుకు ప్రయత్నం చేసినా దొరకలేదు.

**పాక్ నీచపు పోస్టులు...** పాక్ ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి నీచపు పోస్టులు సోషల్ మీడియాలో పెడుతూ గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తోంది.అయితే ప్రపంచంలో ఎవరూ నమ్మే పరిస్థితి లేకపోవడం గమనార్హం.కేంద్ర ప్రభుత్వం,ఆర్మీ అధికారులు చెప్పిన విషయాలు మాత్రమే దేశ ప్రజలు విశ్వసిస్తున్నారు.

**పత్రికల పేరుతో కరపత్రాలు ..... బీజేపీ ఎంపీ రఘునందనరావు..** పత్రికల పేరుతో కరపత్రాలు సోషల్ మీడియాలో పెడుతూ ,దేశ సార్వభౌమత్వం,దేశ సమగ్రత కు వ్యతిరేకంగా సమచారం ఇచ్చిన ఆ రెండు పత్రికలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎంపీ రఘునందనరావు డిమాండ్ చేశారు. భారత్ యుద్ధ విమానాలు పాక్ కూల్చినట్లు తప్పుడు వార్తలు రాసిన నిర్వాహకుల్ని అరెస్ట్ చేయాలని ఉప రాష్ట్రపతి, జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సైనికులు,ప్రజల మనోభావాలు దెబ్బ తినేలా ఎవరు రాసినా ,అడ్డగోలుగా ట్వీట్లు పెట్టినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందని,కనీసం అవగాహన లేనివారు పత్రికలు పేరుతో కరపత్రాలు నడుపుతూ ఇష్టారాజ్యంగా వార్తలు రాస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.సంయమనం పాటించాలని దేశ ప్రధాని మోడీ విజ్ఞప్తిని గౌరవించాలని కోరారు.

**–రవికుమార్)**





# తెలుగు బిడ్డ వీరమరణం

**విజయవాడ, కలంకౌంటర్ :** ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్న మురళి నాయక్ మన దేశం కోసం ప్రాణాలు అర్పించారు, గోరంట్ల మండలం కల్లి తండా గ్రామానికి చెందిన శ్రీరామ్ నాయక్ కుమారుడు మురళీ నాయక్ మృతిచెందినట్లు సమాచారం.... ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్న మురళి నాయక్ మన దేశం కోసం ప్రాణాలు అర్పించారు, గోరంట్ల మండలం కల్లి తండా గ్రామానికి చెందిన శ్రీరామ్ నాయక్ కుమారుడు మురళీ నాయక్ మృతిచెందినట్లు ప్రకటించారు.





## దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన యోధుడు - మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,కలంకౌంటర్ :** అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి ,సత్యసాయి, తిరుపతి జిల్లాల ఇంఛార్జ్ మంత్రి జోహార్ మురళీనాయక్ పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో సత్యసాయి జిల్లా కల్లితండాకు చెందిన జవాను మురళీ నాయక్ వీర మరణం పొందడం తీవ్ర వేదనను కల్గించింది. దేశ రక్షణ కోసం ప్రాణాలు విడిచిన మురళీ నాయక్ వీర మరణం తెలుగు ప్రజలకే కాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం పాకిస్తాన్ తో యుద్ధంలో మురళీ నాయక్ ప్రదర్శించిన ధైర్యసాహసాలకు బిగ్ సెల్యూట్ మురళీ నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడ్ని ప్రార్ధిస్తున్నాను మురళీ నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి మురళీ నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది


## తెలుగు జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించిన సిఎం చంద్రబాబు

**ఉరవకొండ, కలంకౌంటర్ :** దేశ రక్షణలో పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళినాయక్ ప్రాణాలు కోల్పోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మురళీనాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లతో ఫోన్‌లో మాట్లాడి సీఎం వారిని పరామర్శించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు. 25 ఏళ్ల వయసులోనే దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని సిఎం తెలిపారు. వీరజవాన్ మురళీ తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిది అయినా....ధైర్యంగా ఉండాలని ముఖ్యమంత్రి వారిని కోరారు.

## మురళినాయక్ ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది.

భారత పై పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళినాయక్ ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. దేశ రక్షణలో భాగంగా జరిగిన పోరాటంలో రాష్ట్రానికి చెందిన వీరజవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళీనాయక్ త్యాగాన్ని దేశమంతా గుర్తుపెట్టుకుంటుంది. 25 ఏళ్ల చిన్న వయసులోనే బిడ్డను పోగొట్టుకున్న వీరజవాన్ మురళీ తల్లిదండ్రుల ఆవేదన తీర్చలేనిది. ఉన్న ఒకే ఒక బిడ్డను కోల్పోయిన లోటు తీర్చి లేనిది. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని వారిని కోరుతున్నాను. దేశం కోసం అమరుడైన మురళీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన యువ జవాను మురళీ నాయక్ పేరు చరిత్రపుటల్లో చిరస్మరణీయమైనదిగా నిలిచిపోతుంది. దేశ రక్షణలో ఆయన చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోంది.

VAARAHI
— SILKS —
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK

# ఎంఎల్సీగా ప్రమాణం చేసిన కావలి గ్రీష్మ





**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యురాలుగా ఇటీవల ఎంపికైన కావలి గ్రీష్మ ఎంఎల్సీగా ప్రమాణం చేశారు. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలోని శాసన మండలి అధ్యక్షులు చైర్మన్ కొయ్యే మోషన్ రాజు వారి చాంబరులో ఆమెతో శాసన మండలి సభ్యురాలుగా ప్రమాణం చేయించారు. అనంతరం శాసన మండలి నియనిబంధనలకు సంబంధించిన కిట్ ను చైర్మన్ మోషేన్ రాజు ఎంఎల్సి గ్రీష్మకు అందించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర శాసన సభ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్యదేవర,శాసన మండలి సభ్యురాలు గ్రీష్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ



**తిరువూరు,కలంకౌంటర్ :** వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో 39 రోజు మజ్జిగ పంపిణీ చేశారు .చీరాల సెంటర్ సిరి జ్యువెలరీ షాప్ వద్ద ప్రతి రోజూ దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.

# నూరు శాతం సౌర శక్తి గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**● రేపు ఎంపిక చేసిన గ్రామాలలో పీఎం సూర్య ఘర్ మేళాను విజయవంతంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్**



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలను నూరు శాతం సౌర శక్తి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథక పురోగతిపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, బ్యాంకర్లు తదితర అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహాలపై సౌర శక్తి ఫలకాల ఏర్పాటుతో సొంతంగా వినియోగదారులే విద్యుత్తు ఉత్పత్తి చేసుకోవచ్చని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పొందడమేకాక, బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. దీనికి వివిధ బ్యాంకులు ఋణ సౌకర్యం కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, విద్యుత్ శాఖ అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులు గ్రామాలలోని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సౌర శక్తి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే క్రమంలో ఎంచుకున్న గ్రామాలలో రేపు శనివారం 8 మండలాల్లోని ఆయా గ్రామాలలో పీఎం సూర్య ఘర్ మేళాను విజయవంతంగా నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. మచిలీపట్నం మండలంలో చిన్నాపురం గ్రామం, కోడూరు మండలంలో ఆర్ వీ పల్లి, పెదన మండలంలో నందమూరు, ఉంగుటూరు మండలంలో ఆత్కూరు, బాపులపాడు మండలంలో వేలేరు, పెదపారుపూడి మండలంలో వెంట్రప్రగడ, కంకిపాడు మండలంలో కే ఎస్ ఎన్ పాలెం, చల్లపల్లి మండలంలోని యార్లగడ్డ గ్రామంలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం లేదా పాఠశాల ఆవరణలో గుర్తించిన లబ్ధిదారులకు అక్కడికక్కడే రుణాలను మంజూరు చేయడంతో పాటు సౌరశక్తి సామాగ్రిని అందించి తక్షణమే వారి గృహాలపై సౌరశక్తి ఫలకాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గృహాలపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకున్న అనంతరం సౌర విద్యుత్ ద్వారా పొందిన లబ్ధిని, అదేవిధంగా అదనంగా విద్యుత్ ఉత్పత్తి చేసి ఉంటే పొందిన లాభాన్ని సంబంధిత బిల్లులను లబ్ధిదారులు తమ ఫోన్లలో స్టేటస్లుగా పెట్టుకునే విధంగా ప్రోత్సహించాలని, తద్వారా అది గమనించిన ఇతరులకు ఆదర్శంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యానంద, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, బ్యాంకర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళీ కుటుంబానికి అండగా ఉంటాం...

**● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ● జవాన్ తల్లిదండ్రులకు పరామర్శ ● కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ బంధువులు ● భావోద్వేగానికి గురైన కంటతడిపెట్టిన మంత్రి సవిత ● సొంతంగా రూ.5 లక్షల అందజేత ● గోరంట్లలో మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు● పాకిస్తాన్ తో జరుగుతున్న ధర్మయుద్ధంలో మనదే గెలుపు : మంత్రి సవిత ● వీర జవాన్ తల్లిదండ్రులను ఫోన్ లో పరామర్శించిన సీఎం చంద్రబాబు**





**పెనుకొండ/గోరంట్ల,కలంకౌంటర్ :** ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లితాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీర మరణం పొందడంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. విచారం వ్యక్తంచేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామంలో మురళీ నాయక్ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో గోరంట్ల మండలం కల్లి తాండ గ్రామానికి చెందిన వీర జవాన్ మురళీ నాయక్ వీరమరణం పొందారు. విషయం తెలుసుకున్న వెంటనే కల్లితాండ గ్రామానికి వెళ్లి మురళీ నాయక్ తల్లిదండ్రులను మంత్రి శుక్రవారం పరామర్శించారు. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయిని చూసి మంత్రి భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. తేరుకున్నాక మురళీ నాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. ప్రభుత్వంతో పాటు దేశమంతా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. తమ ఏకైక బిడ్డ యుద్ధంలో వీర మరణం చెందడంతో మురళీ నాయక్ తల్లిదండ్రులు శ్రీరాములు నాయక్, జ్యోతిభాయి కడుపు కోత వర్ణాతీతమన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ ను సూర్య చంద్రులు ఉన్నంత వరకూ గుర్తించుకుంటామన్నారు. మురళీ ప్రాణ త్యాగం వృథా కానివ్వబోమని, శత్రువును చిత్తుగా ఓడించి తీరుతామని తెలిపారు. పాకిస్తాన్ జరుగుతున్న ధర్మయుద్ధంలో కేంద్ర ప్రభుత్వానికి, సైనికులకు రాజకీయాలకతీతంటా అండగా ఉండాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**మురళీ నాయక్ విగ్రహం ఏర్పాటు..** ధర్మం కోసం జరుగుతున్న పోరాటంలో మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. వీర జవాన్ తల్లిదండ్రులు విషాదంలో ఉన్నా తమ బిడ్డ దేశం కోసం ప్రాణాలు అర్పించడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. బాధిత కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తాను కూడా సొంతంగా రూ. 5 లక్షలు అందజేసినట్లు మంత్రి సవిత తెలిపారు. మురళీ నాయక్ ధైర్య సాహసాలు భవిష్యత్తు తరాలకు తెలియాలనే లక్ష్యంతో గోరంట్ల మండలం ప్రధాన సర్కిల్ లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. మురళీ నాయక్ మృతదేహం శనివారం బెంగుళూరు నుంచి స్వగ్రామానికి వస్తుందని, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు మురళీనాయక్ చిత్ర పటానికి మంత్రి సవిత నివాళులర్పించారు.

**ఫోన్లో సీఎం చంద్రబాబు పరామర్శ..** వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను సీఎం చంద్రబాబునాయుడు ఫోన్ లో పరామర్శించారు. మంత్రి సవిత ఫోన్ చేసి సీఎం చంద్రబాబుకు ఇవ్వగా, ఆయన మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. మురళీ ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తోందని, ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు.

# రైతులు బహుళ పంటలను చేపట్టేలా అడుగులు వేయాలి..

**● మేధోమదన సదస్సు ద్వారా మిర్చి టమాట పంటలపై రైతులకు అవగాహన.. ● రైతులు పంటల సాగులో శాస్త్రీయ విధానాన్ని పాటించాలి.. ● ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించాలి.. ● నాణ్యమైన పంటలను పండిరచినప్పుడే గిట్టుబాటు ధర లభిస్తుంది.. ● ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్.**




**విజయవాడ,కలంకౌంటర్ :** రైతులు పండిరచిన పంటలకు గిట్టుబాటు ధర పొందేలా బహుళ పంటల(మల్టీక్రాప్)ను చేపట్టాల్సిన అవసరం ఉందని టమాట, మిర్చి పంటల రైతులకు సాగులో శాస్త్రీయ విధానం, ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన దిగుబడులను సాధించి ఆర్థిక పురోగతిని సాధించేలా మేధోమదన సదస్సును నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. రాష్ట్ర ఉద్యానశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని జలవనరుల శాఖ కార్యాలయ ఆవరణంలోని రైతు శిక్షణ కేంద్రం నందు రాష్ట్రానికి చెందిన మిర్చి, టమాట రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తలు ఎగుమతి దారులతో నిర్వహించిన మేధోమదన సదస్సుకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఉద్యాన రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి సరైన గిట్టుబాటు ధర కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ము ఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆయన ఆలోచనల మేరకు టమాట, మిర్చి పంటలను పండిరచే రైతులకు పంటల దిగుబడి, మార్కెటింగ్, గిట్టుబాటు ధర వంటి విషయాలలో అవగాహన కల్పించేందుకు మేధోమదన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా రైతులు ఎప్పుడు ఒకే రకమైన పంటలను కాకుండా బహుళ పంటలు (మల్టీక్రాప్)ను చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. చేపట్టే పంటలపై రైతుకు అవగాహన కలిగి ఉండాలన్నారు. నాణ్యమైన విత్తనం, మొక్కల ఎంపిక నుండి నాటడం, పోషణ వంటి విషయాలపై శాస్త్రీయ విధానాన్ని పాటించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ విధానాలను పాటించినప్పుడే నాణ్యమైన దిగుబడులను పొందగలుగుతారని తద్వారా గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రీయ సాగు పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం, మార్కెట్ సౌకర్యం వంటి విషయాలపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ సమయంలో పంటలు చేపడితే మార్కెట్లో డిమాండ్ కలిగి గిట్టుబాటు ధర లభిస్తుందనే విషయంలో వ్యవసాయ ఉద్యాన శాస్త్రవేత్తల అందించిన సలహాలు, సూచనలు పాటించాలన్నారు. ఉదాహరణకు ఇటీవల ఒకానొక సమయంలో టమాట ధర అధికంగా ఉండడంతో పంటకు కాపాలదారుడును ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిరదని అదే మరోక సమయంలో పంటకు ధర లేక పంట కోసి రోడ్లపై విడిచే పరిస్థితి ఏర్పడిరదన్నారు. ఇటువంటి వ్యత్యాసం రావడానికి గల కారణాలు రైతులకు తెలిసినప్పుడు గిటుబాటు ధర లభించే సమయానికి పంటలు చేపట్టే అవకాశం ఉంటుందన్నారు. సరైన గిట్టుబాటు ధర లభించాలంటే పండిరచే పంటలో నాణ్యత ప్రమాణాలు ఉండాలన్నారు. మోతాదుకు మించి రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడడం వలన వాటి అవశేషాల కారణంగా పంట త్వరగా పాడ్కెపోవడంతో పాటు ఎగుమతుల సమయంలో ధర తగ్గిపోవడం జరుగుతుందన్నారు. దీనిని నివారించేందుకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ నాణ్యమైన పంటలు పండిరచి గిట్టుబాటు ధర పొందడం ఒక్కటే మార్గమన్నారు. రైతులను ఆదుకునేందుకు స్థానికంగానే ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వాతావరణ పరిస్థితులను ముందుగానే అంచనా వేసే సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికి రైతులు పంట నష్టపోవడం దురదృష్టకరమన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తల ద్వారా రైతులకు సరైన సమాచారం పొందాలన్నారు. ఈదురు గాలుల తీవ్రత నుండి పంటను రక్షించుకునేందుకు విండ్ బ్రేకర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్ తెలిపారు. రాష్ట్ర ఉద్యాన, పట్టుపురుగుల పెంపక శాఖ డైరెక్టర్ డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ టమాట మిర్చి రైతుల తో సదస్సు నిర్వహించడానికి గల ముఖ్య కారణం మిర్చి పంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించేలా అవగాహన కల్పించడమేనన్నారు. ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేక మిషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. మన రాష్ట్రంలో 12 లక్షల మంది రైతులు 6 లక్షల హెక్టార్లలో ప్రకృతి సేద్యం నిర్వహిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యప్తంగా జపాన్, జర్మనీ, యూరప్ కు చెందిన అనేక మంది శాస్త్రవేత్తలు ప్రకృతి సేద్యాన్ని ప్రసంశిస్తున్నారన్నారు. రైతులు మోనోక్రాప్ వైపు కాకుండా మల్టీక్రాప్ వైపు దృష్టి సారించాలన్నారు.

# శ్రీ వాసవి జయంతి మహోత్సవములు!





**పెడన( కృష్ణా జిల్లా),కలంకౌంటర్ :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాతకు లక్ష మల్లెల పుష్పార్చన కుంకుమ పూజలు కార్యక్రమాన్ని పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యులచే శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి మాత కు వెయ్యి మామిడి పండ్లతో చేసిన అలంకరణ పలువురు భక్తులను ఎంతగానో ఆకర్షించింది. ఈ సందర్భంగా శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన కార్యవర్గ సభ్యులు లలిత పారాయణ భగవద్గీత సౌందర్య లహరి పారాయణలను అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. సాయంత్రం వాసవి క్షేత్రం ప్రాంగణంలో శ్రీ వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు ఈరోజు ఉభయ దాత కొల్లిపర కృష్ణకుమారి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ నేటితో శ్రీ వాసవి జయంతి మహోత్సవములు ముగియనున్నాయని శనివారం స్థానిక శ్రీ వాసవి ప్రార్థన మందిరములో నిర్వహిస్తున్న ఆర్యవైశ్య అన్న సమారాధన కార్యక్రమానికి పెడన పట్టణ మండల పరిసర ప్రాంతా ఆర్యవైశ్య సోదర సోదరీమణులందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు



పాకిస్తాన్ దాడిలో వీరమరణం పొందిన మన తెలుగు బిడ్డ జవాన్ మురళీ నాయక్ వారి తల్లిదండ్రులతో ఉన్న ఫోటో

# నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు ప్రజా ప్రతినిధుల విరాళం

**హైదరా బాద్,కలంకౌంటర్ :** పాకిస్థాన్లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో నేషనల్ డిఫెన్స్ ఫండ్ కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో చర్చించారు. సీఎం సూచన మే- రకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్

**అమరావతి,కలంకౌంటర్ :** జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్తాన్ సేనలతో తలపడుతూ వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్? కు సెల్యూట్ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మురళీ నాయక్?స్వస్థలం శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండామురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను

# 'మోదీ సర్.. మిస్సైల్స్ ఇవ్వండి పాకిస్థాన్ను లేపేస్తాం'




**బలూచీలు,కలంకౌంటర్ :** భారత్ తమకు సైనిక సహాయం చేయాలని పాకిస్థాన్లోని బలూచిస్థాన్ ప్రావిన్స్లోని కొందరు ప్రతినిధులు, పౌరులు కోరుతున్నారు. 'మేం చేసే యుద్ధంలో పాకిస్థాన్ను శిక్షించాలంటే భారత్ వెంటనే మాకు సైనిక సాయం చేయాలి. పాక్ భూభాగంలో 46% ఉన్న బలూచిస్థాన్ విదేశీ సాయం, ఆయుధాలు లేకుండా పోరాడలేదు. మోదీ సర్ వెంటనే బలూచ్ ఫైటర్లకు మిస్సైల్స్ ఇవ్వండి. అద్భుతాలు చేసి చూపిస్తాం. పోరాటమే మా ఊపిరి' అని ట్వీట్లు చేస్తున్నారు.

# దటీజ్ భారత్ పవర్!



పాకిస్తాన్ విమానాన్ని కూల్చి లేపుకొచ్చిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానం .....

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలో ఎస్వీఎస్ కళ్యాణ మండపంలో కందుకూరు మండలం మాచవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సూరం చిరంజీవి రెడ్డి సోదరుడు మురళీకృష్ణ రెడ్డి కుమారుడు సాయి రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.వీరి తో పాటు మరికొందరు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## టీ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విర్కో ఫౌండేషన్ వారిచే రూ.90000 విలువ చేసే యుపిఎస్, బ్యాటరీల వితరణ

- కళాశాలకు ఇదివరకే దాదాపు రూ.10 లక్షల విలువైన ఆధునిక డెస్క్ టాప్ కంప్యూటర్లను అందజేసిన విక్రో ఫౌండేషన్





**కందుకూరు,కలంకౌంటర్ :** వెనకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్న విర్కో ఫౌండేషన్ చైర్మన్ నారాయణరెడ్డి, టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గతంలో డొనేట్ చేసిన దాదాపు రూ.10 లక్షల విలువైన 15 ఆధునిక హెచ్ పి డెస్క్ టాప్ కంప్యూటర్లు మెరుగ్గా పనిచేయుటకు దోహదపడే విధంగా దాదాపు రూ. 90000 విలువ చేసే యుపిఎస్ మరియు ఎక్సైడ్ బ్యాటరీలను అందించడం జరిగింది. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కొరకు వీటిని వాడాలని వారు సూచించారు. విర్కో ఫౌండేషన్ అందిస్తున్న సేవలను గూర్చి ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ కొనియాడారు. వీటితోపాటు అద్భుతమైన కార్యక్రమం స్కాలర్షిప్ ప్రోగ్రాం. కాలేజీ విద్యార్థులకు, పదవ తరగతిలో మంచి గ్రేడ్ లో పాస్ అయిన పిల్లలకు స్కాలర్షిప్స్ అందిస్తూ వారిని ఉన్నత విద్యకు ప్రోత్సహించడం జరుగుతోందని డాక్టర్ రవికుమార్ తెలిపారు. అందులో భాగంగానే టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కూడా UPS మరియు బ్యాటరీలను, ఫౌండేషన్ అందించడం చాలా సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలో విద్యార్థినీ విద్యార్థుల యొక్క నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ సహాయం చేసినట్లు ఆ ఫౌండేషన్ తెలియజేసింది. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ హార్దిక సాయం (వితరణ) అందించడంలో తోడ్పాటు అందించినవారు నారాయణ రెడ్డి గారి మిత్రులు కొండేపి శ్రీరామ చంద్ర రావు. వారు గతంలో కళాశాలకు హార్దిక, ఆర్థిక సాయం అందించిన రిటైర్డ్ హెడ్మాస్టర్ ఇప్పగుంట మల్లికార్జున రావు శిష్యులు. ఈ సౌకర్యాలను కళాశాల విద్యార్థినీ విద్యార్థుల యొక్క నైపుణ్యాల మెరుగుదలకు మరింత సమర్థవంతంగా వినియోగించుకుంటామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కలిగిన నేత విద్యాసాగర్

- పోరాట పటిమ గల నాయకుడు విద్యాసాగర్ ను రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నుకుందాం.
- ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం.

**విజయవాడ,కలంకౌంటర్ :** గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో సేవలందింస్తూ పోరాటపటిమ గల నాయుకుడిగా గుర్తింపు పొందిన ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ప్రస్తుత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర అధ్యక్షులుగా అభ్యర్థిత్వానికి ఎన్టీఆర్ జిల్లా పూర్తి మద్దతు తెలుస్తుందని జిల్లా కార్యవర్గ సమావేశం తీర్మానం చేసిందని ఎన్జీజీవో అధ్యక్షులు డి. సత్యనారాయణ రెడ్డి తెలిపారు. గాంధీనగర్ లోని ఎన్జీజీఓ హెూంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో కార్యవర్గ సమావేశం డి.సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత అధ్యక్షులు కేవీ శివారెడ్డి పదవీకాలం ఈ నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో నూతన అధ్యక్షుడని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించగలగే నాయకత్వానికి విద్యాసాగర్ మంచి ఉదాహరణ అన్నారు. చేపట్టిన ప్రతి పదవికి న్యాయం చేసిన చరిత్ర ఆయనకు ఉందన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో ఉద్యోగులు ఎదుర్కొన్న అనేక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్జీజీవో పూర్వ అధ్యక్షుడిగా ఆయన అనుసరించిన పోరాట విధానాల వల్లనే ఉద్యోగులకు ఎంతోకొంత ఉపశమనం లభించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణకు సంబంధించిన వేతన సవరణ కమిషనర్ ని వెంటనే ఏర్పాటు చేయాలని, వేతన సవరణ 01 జుల్కై 2023 నుంచి అమలు చేయవలసి ఉండగా, నేటి వరకు వేతన సవరణ కమిషనర్ ని నియామకం చేయకపోవడంతో ఉద్యోగులు తమకు హక్కుగా దక్కాల్సిన ఆర్థిక ప్రయోజనాలను నష్టపోతున్నారని వెంటనే కమీషనర్ను నియమించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. ఉద్యోగులకు బకాయి ఉన్న మూడు డి.ఏలు మంజూరు చేయవలసి ఉన్నదని, కనీసం ఒక డి.ఏ మంజూరు, సరెండర్ లీవ్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు వివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం వద్ద పెండిరగ్ లో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షన్ దారులు సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత దశలవారీగా అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో సామరస్య పూర్వక విధానం తో పరిష్కరిస్తున్నారని ఆయన తెలిపారు.

# గిరిజన ప్రాంతాల్లో త్రాగు నీరు, మౌలిక వసతులకు రూ. 156 కోట్లు విడుదల

- గిరిజన ప్రాంతాల్లోని అన్ని స్కూల్స్ లో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం
- గిరిజన పథకాల అమలులో మెరుగైన ఫలితాలు సాధించాలి
- 9 ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, లైన్ డిపార్ట్ మెంట్ ఆఫీసర్స్ తో సమీక్ష
- గిరిజన ఆడబిడ్డగా గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేస్తా
- గుమ్మిడి సంధ్యారాణి, గిరిజన సంక్షేమం మరియు మహిళా & శిశు సంక్షేమ శాఖ ల మంత్రి




**విజయవాడ,కలంకౌంటర్ :** రాష్ట్రంలోని అన్ని గిరిజన గ్రామాల్లో విద్య, వైద్యం, త్రాగు నీరు, రోడ్లను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని గిరిజన సంక్షేమం మరియు మహిళా & శిశు సంక్షేమ శాఖ ల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. రాష్ట్రంలోని 9 ఐటీడీఏ పీవోలు, ఇతర లైన్ డిపార్ట్ మెంట్ల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని మంత్రి శుక్రవారం విజయవాడలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ జూన్ లో స్కూల్స్ ప్రారంభించే నాటికి అన్ని స్కూల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అందుకు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో రూ. 156 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. 4,000 పై చిలుకు గిరిజన గ్రామాల్లోని ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని ఇప్పటికే దాదాపు మెజారిటీ గ్రామాల్లో త్రాగు నీరు అందించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, త్రాగు నీరు, సాగు నీరు, రోడ్లు ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవడంతోపాటు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తీసుకున్న చర్యలను ఈ సమీక్షా సమావేశంలో పరిశీలించామన్నారు. గిరిజన ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాల్లో కూడా ఐసీడీఎస్ కార్యక్రమాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పిల్లలకు మంచి పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు చేపట్టామన్నారు. 2,000 అంగన్ వాడీ కేంద్రాలు, 1268 మినీ అంగన్ వాడీ కేంద్రాలు గిరిజన ప్రాంతాల్లో పనిచేస్తున్నాయన్నారు. వీటి ద్వారా గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. పూరి గుడిసెల్లో ఉన్న వారికి పక్కా ఇళ్లు కట్టించాలి అని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, మున్సిపాల్టీల్లో 2 సెంట్ల స్థలం ఇచ్చి అందులో పక్కా ఇళ్ల నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పాడేరు, శ్రీశైలం ప్రాంతాల్లో ఎక్కువగా గిరిజనులు ఉన్నట్టు గుర్తించామన్నారు. కొందరు గిరిజనులకు ఆధార్, రేషన్ కార్డులు లేవని అలాంటి వారందరికీ ప్రత్యేక డ్రైవ్ పెట్టి ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన అరకు కాఫీ ని ఈ ఏడాది లక్ష ఎకరాల్లో సాగు చేస్తున్నామని, ప్రత్యేకంగా వ్యవసాయం, ఉద్యాన పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గిరిజన ప్రాంతాల్లో డాక్టర్స్ ను నియామకం చేసినా వారు అక్కడ నివాసం ఉండటం లేదని అక్కడే ఉండేలా నియామకాలు చేసి గిరిజనులకు మంచి వైద్యం అందించ బోతున్నామన్నారు. గిరిజన గ్రామాల్లో యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. గర్భిణి మహిళలకు ఉపయోగపడే విధంగా బర్త్ వెయిటింగ్ హాల్స్ ఏర్పాటు చేశామన్నారు.. డెలివరీ అయిన గర్భిణీలను తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనంలో సు-రక్షితంగా ఇంటివద్దకే పంపిస్తున్నామన్నారు. పట్టణాల్లో కన్నా గిరిజన ప్రాంతాల్లోనే నార్మల్ డెలివరీలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మెగా డీఎస్సీలో 2 వేల పై చిలుకు ఉద్యోగాలు గిరిజనులకు వున్నాయన్నారు. దీనివల్ల అనేక మంది గిరిజన యువత జీవితాలు మెరుగుపడతాయన్నారు. జీవో నెంబర్ 3 గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని, అందుకే సుప్రీం కోర్టు ఆ జీవోను కొట్టివేసిందన్నారు. ఆ జీవో స్థానంలో గిరిజనుల హక్కులు కాపాడేందుకు వేరే జీవో ఎలా తీసుకురావాలో ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. రాష్ట్రంలో 9 ఐటీడీఏ లు వున్నాయని, విజయవాడ, నెల్లూలు ఐటీడీఏ ల్లో గిరిజన ప్రాంతాలు లేకపోవడం వల్ల వాటిని అధికారికంగా చూపించలేకపోతున్నామన్నారు. డోలి మోతలు లేని రాష్ట్రం గా ఆంధ్రప్రదేశ్ ఉండాలి అని ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అందుకు మేమంతా కృత నిశ్చయంతో పనిచేస్తున్నామన్నారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి
- స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగేయాలి
- ఇప్పటికే విజయ పథంలో పయనిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**విజయవాడ,కలంకౌంటర్ :** ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరైన స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగులేస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచిం చారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ, మెప్మా ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాలకు చెందిన 70 మంది మహిళలు కృష్ణా జిల్లా, సూరంపల్లిలోని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఆంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏఎల్ఈఏపీ) పారిశ్రామిక ఎస్టేట్ను సందర్శించారు. వీరిలో ఇప్పటికే యూనిట్లు ప్రారంభించి నడుపుతున్న వారితో పాటు భవిష్యత్తులో పరిశ్రమలను స్థాపించాలనుకునే మహిళలు ఉన్నారు. ఏఎల్ఈఏపీ చేయూతతో ప్రారంభమైన పారిశ్రామిక యూనిట్ల యజమానులతో మహిళలకు అవగాహన కల్పించారు. శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్, శ్రీ సహస్ర ఇండస్ట్రీస్, హెచ్వీ ఆగ్రో టెక్, కోనా ఫుడ్స్, గ్రామీణ, రమ్య గార్మెంట్స్ తదితర యూనిట్ల యజమానులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించడానికి ముందస్తు సన్నద్ధత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వనరుల సమీకరణ, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, నైపుణ్య శిక్షణ, సాంకేతిక మద్దతు, సంప్రదాయ, అధునాతన మార్కెటింగ్ సౌకర్యాలు, ఈ-మార్కెటింగ్ తదితరాలపై స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించారు. పారిశ్రామిక యూనిట్ నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, వాటిని ఎదుర్కొనేందుకు అను సరించాల్సిన వ్యూహాలు తదితరాలపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో ప్రభుత్వం ఒక కుటుంబం-ఒక పారిశ్రామి కవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్తోందని.. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించేందుకు పారిశ్రామికవే త్తలుగా ఎదగాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, కార్య క్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పారిశ్రామిక వేత్తగా ఎదిగి తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పం, ఆలోచనకు ఆశయం తోడైతే విజయవంతంగా ముందుకెళ్లొచ్చని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలు ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని, జీవ-నోపాధి రుణాలను సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, ఏఎల్ఈఏపీ-విజయవాడ ఛైర్పర్సన్ కె.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

## జయహెూ.. ఆపరేషన్ సింధూర్..

- పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పిన ఆర్మీ జవాన్లకు సలాం.
- పిఎం నరేంద్ర మోడీ బాటలోనే దేశం అడుగులు.
- ఉగ్రవాదం అంతం లక్ష్యంగా త్రివిధ దళాలు - మంత్రి సుభాష్.

**రామచంద్రపురం/అమరావతి, కలంకౌంటర్ :** ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారతీయ సాయుధ దళాలు చేస్తున్న దాడులను చూస్తుంటే చాలా గర్వంగాఉంది. ఉగ్రదాడిలో మతం చూసి ప్రాణాలు తీయడం ఎంతో బాధాకరం. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో, సహకారంతో దెబ్బకు దెబ్బ తీసిన ఆర్మీ జవాన్లకు సలాం. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ స్థావరాలని ధ్వంసం చేసిన ఆర్మీ జవాన్లకు ఉద్యమ నమస్కారాలు. ఎంతో సాహసో పేతంగా ఆర్మీ జవాన్లు చేపట్టిన ఈ ఆపరేషన్ ఉగ్రవాదుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచింది. కోట్లాదిమంది భారతీయులు గర్వంగా తలపైకెత్తుకుని భారత్ కు జేజేలు పలుకుతున్నారు. త్రివిధ దళాలకు అండగా నిలుద్దాం. రాబోయే రోజుల్లో భారతదేశం వైపు చూడాలంటే ఉగ్రవాద సంస్థల గుండెల్లో వణుకు పుట్టి భయపడే పరిస్థితి ఉండాలి. ఇప్పటివరకు ఎన్నో అక్రమాలు చేసిన పాకిస్తాన్ ను వదిలిపెట్టాం.. ఇకనుంచి వదిలిపెట్టే ప్రసక్తే లేదు.. ఖబర్దార్ పాకిస్తాన్ ద్రోహుల్లారా.. మా దేశమంతా ఒకేసారి “జై భారత్ “అనే నినదిస్తే ఆ శబ్దానికే సగం చస్తారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.


## దేశ సైన్యానికి ఆదిపరాశక్తి శ్రీ అంకమ్మ తల్లి అనుగ్రహం ఉండాలి - డాక్టర్ చక్కా కేశవ

**కందుకూరు,కలంకౌంటర్ :** భారతదేశ సైన్యానికి, ప్రధాని నరేంద్ర మోడీకి ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అనుగ్రహం ఉండాలని శుక్రవారం కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి ఆలయంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగ్ర దేశమైన పాకిస్తాన్ నీ మట్టి కరిపించే మనో ధైర్యాన్ని భారత సైన్యానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి శ్రీ అంకమ్మ తల్లి ఆశీస్సులు ఇవ్వాలని కేశవరావు ఆకాంక్షించారు. భారతదేశం వైపు కన్నెత్తి చూడాలంటే పాకిస్తాన్ కు ఉగ్రవాదులకు వెన్నులో వణుకు పుట్టే విధంగా ఆపరేషన్ సిందూర్-2 తో సమాధానం చెప్పాలని అన్నారు. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష కూడా ఇదేనని అన్నారు. కావున ప్రతి ఒక్కళ్ళు భారత సైన్యానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని తమ మద్దతుతో పాటు, తమ ఇష్టదైవానికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని కోరారు.



## యుద్ధం వస్తే....

మా దేశంలో......
చీమలు సివంగులై మీ మీదకు ఉరుకుతాయి.
తూనీగలు ఆయుధాలెత్తుకొనిఅరుస్తూ వెంటబడతాయి.
తేనెటీగలు గ్రానైడ్రలను మోస్తూ మీకు చెమటలు పట్టిస్తాయి.
కొంగలు యుద్ధవిమానాలను కొంగుకు కట్టుకొని దాడులు చేస్తాయి.
పిచ్చుకలు సైరన్లను సై... సై... అంటూ దాచి డు తీయిస్తాయి.
చిలుకలు శరీర ఆచ్ఛాదనలను తగిలించుకొని,బుల్లెట్ల వర్షాన్ని కురిపిస్తాయి.
వడ్రంగి పిట్టలు మీ లోయలలో బంకర్లను మందుగుండు తో లేపేస్తాయి.
పాలపిట్టలు దుర్మార్గపుచూపుల్ని శాశ్వత నిద్రలోకి పంపడానికి మినీ మిస్సైళ్లను సిద్ధం చేశాయి.
పావురాళ్లు దుర్భేద్యమైన ఐరెన్డోమ్స్ రేడిచేసి మీ చర్యలను గమనిస్తున్నాయి.
గోరువంకలు మీచే మిస్సైల్స్ మంటల్తో అగ్ని స్నానాలు చేయిస్తాయి.
ఆల్బాట్రోసెస్ సముద్ర పక్షి తన రెండు రెక్కలతో విక్రాంత్, విక్రమాదిత్య లను ఆలోచనలతో నడిపిస్తూ మీకు సడన్ షాక్ ఇస్తుంది.
ఛాతక పక్షులు యాంటి శాటిలైట్ బాంబులతో కనిపించని యుద్ధమే చేస్తుంది.
ఖబద్దార్...
భద్మాష్....
నీ కొమ్మను నీవే నరుక్కొంటున్నావ్.
నీ తలను మా పాదాలకు అర్పణ చేస్తున్నావ్.
నీ ఆయుష్ తీరినట్లే........
భారత దేశ తలపై సంపూర్ణ కాశ్మీర్ టోపీ నిలిచినట్లే...



**-గాదంశెట్టి. శ్రీనివాస్**
**ఉప్పుగుండూరు, ప్రకాశం జిల్లా.**



పాకిస్థాన్ కాల్పుల్లో జమ్మూ కాశ్మీర్‌లో ప్రాణాలు కోల్పోయిన వీర సైనికుడు మురళీ నాయక్ చిత్రపటానికి ఉరవకొండ నియోజకవర్గం, చాయాపురంలో పూలమాల వేసి నివాళు లర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు.

–అమరావతి,కలంకౌంటర్ :

## పేదల పాలిట ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు - ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో పనిచేస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫిబ్రవరి 15వ తేదీన కందుకూరు నియోజకవర్గం విచ్చేసిన సందర్భంగా దూబగుంట నుంచి కోవూరు గ్రామం వరకు రోడ్డు నిర్మాణం కొరకు 80 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని ఈ పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని, అదేవిధంగా గ్రామీణ రహదారి పనుల కొరకు నాబార్డ్ నిధులు ద్వారా 3 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. కేవలం సంక్షేమ కాదు అభివృద్ధి చేసి చూపించేందుకు కూడా కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం ఉదయపు నడక మిత్రమండలి , మహిళ విభాగం ఆధ్వర్యంలో 10 . వ రోజు మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షులు జల్దు మురళీనాథ్ ,జోన్ చైర్మన్ కారుమూరి రాజేంద్ర ప్రసాద్ , ట్రెజరర్ వేద లక్ష్మీనరసింహం, వైస్ ప్రెసిడెంట్ ఏ ఆర్ కే బాబురావు , దాత పొట్ల నాగ బేబీ వరలక్ష్మి కుమారుడు షణ్ముఖ శ్రీరాం పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి మండల పరిధిలోని పెదకళ్ళేపల్లి గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ పండాలనేని ప్రకాష్ రావు – కనకదుర్గ దంపతుల ద్వితీయ కుమారుడు నవీన్ కుమార్ – డాలి సౌమ్యశ్రీ వివాహ రిసెప్షన్ కార్యక్రమం పెదకల్లేపల్లి గ్రామంలో జరిగింది. శుక్రవారం మధ్యాహ్నం అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మరియు మాజీ దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కడవకొల్లు నరసింహారావులు నూతన దంపతులను ఆశీర్వదించారు. అవనిగడ్డ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అప్పికట్ల శ్రీనివాసరావు, మోపిదేవి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండపల్లి శ్రీనివాసరావు, చల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పేరం మధుసూదన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# జూలై 10న హంద్రీనీవా నీరు విడుదల

- పనుల పూర్తికి రూ. 3,873 కోట్లు ఖర్చు చేస్తున్నాం
- ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్ 1లో 1,98,000 ఎకరాలకు, ఫేజ్ 2లో 4,04,500 ఎకరాలకు సాగునీరు
- గత పాలకుల నిర్లక్ష్యంతో హంద్రీనీవా ప్రశ్నార్థకం-కూటమి ప్రభుత్వం వచ్చాక శరవేగంగా పనులు
- -సీఎం చంద్రబాబు నాయుడు
- ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎం
- దేశ రక్షణలో అసువులు బాసిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించిన సీఎం చంద్రబాబు







**ఉరవకొండ, కలంకౌంటర్ :** జూలై 10న హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నీటిని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రాజెక్టులో ఫేజ్ – 1, 2 కింద 554 కి.మీ. మేర కాలువ లైనింగ్, వెడల్పు పనులకు రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఐదేళ్ల హంద్రీనీవా పనులు ఆగిపోయాయని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులను శరవేగంగా పూర్తి చేస్తోందని అన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయితే సీమలో కరువు అనే మాట వినబడదని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరు అందుతుందని అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం చాయాపురంలో హంద్రీనీవా సుజల స్రవంతి పనులను క్షేత్రస్థాయిలో సీఎం పరిశీలించారు. అనంతరం చాయాపురంలో నిర్వహించిన ప్రజావేదికలో పాల్గొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం చంద్రబాబు రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం మాట్లాడారు.

**సీమను రతనాలసీమ చేస్తానని ఆరోజే చెప్పా ..** 1996, మార్చి 11వ తేదీన నేను ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రీనీవాకు శంకుస్థాపన చేశాను. మనందరి ప్రియతమ నేత ఎన్టీఆర్ కల హంద్రీనీవా. ఆనాడు రాయలసీమకు నీరు లేదు. ఎడారిగా మారిపోతుందని అందరూ చేతులెత్తేశారు. అలాంటి పరిస్థితుల్లో నమ్మకం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్. ఆనాడు కృష్ణా జలాలను బచావత్ అవార్డు ప్రకారం కేటాయించేవారు. మిగులు జలాలు వాడుకునే అవకాశం ఏపీకి ఉందని భావించిన ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు, నగరి, తెలుగుగంగ వంటి ప్రాజెక్టులు తెచ్చి సీమ దశదిశా మార్చే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత నేను ముఖ్యమంత్రి అయ్యాక సీమకు ఏం చేయాలో అన్నీ చేశాను. ఈ జిల్లాకు నేను ఎప్పుడు వచ్చినా ప్రత్యేకంగా ఈల సౌండ్ వస్తుంది. ప్రజలు పరుగెత్తుకొచ్చి జిందాబాద్ కొడతారు. ఈ జిల్లా రూపురేఖలు మార్చాలని నిర్ణయించాను. ఒకప్పుడు ఇక్కడ వేరుశెనగ పంటే వేసేవారు. పదేళ్లలో రెండేళ్లు మాత్రమే పంట వచ్చేది. నాయకులు నా దృష్టికి తెస్తే రైతులకు నష్ట పరిహారం ఇచ్చాం. నాకింకా గుర్తుంది. ఒకసారి కరువు వచ్చి మనుషులకు, పశువులకు నీరు లేదు. పశువుల కోసం చెరువుల దగ్గర క్యాంపులు పెట్టాం. కోస్తా నుంచి గడ్డి తెచ్చి పశువులను కాపాడాం. రాయలసీమ రాళ్ల సీమ అని చాలామంది అన్నారు. రతనాలసీమ చేస్తానని ఆరోజు చెప్పాను. మొన్నటి ఎన్నికల్లో కూటమికి జిల్లా వాసులు పట్టం కట్టారు.

**చెప్పిన గంటలోనే జీవో ఇచ్చా..** నీరు ఉంటేనే ఏదైనా సాధ్యం . నీటి వనరుల కోసం హంద్రీనీవాను వెడల్పు చేస్తానని చెప్పిన గంటలో జీవో ఇచ్చాను. అదే సమయంలో 37 శాతం పనులు పూర్తి చేశాను. 2014లో మేం గెలిచాక సీమ ప్రాజెకక్టులపై దృష్టి పెట్టాం. కియా పరిశ్రమను ఏపీకి రమ్మంటే నీళ్లు ఎక్కడున్నాయో చెప్పమన్నారు. ఆరు నెలల సమయం తీసుకుని గొల్లపల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఐదేళ్లలోనే కరువు జిల్లాకు కియా వచ్చేలా చేశాం. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు పెట్టారా, ఒక్క రోడ్డుకైనా మట్టి వేశారా, గుంటలు పూడ్చారా, కాల్వల్లో గంప మట్టి తీశారా ... అలాంటి ప్రభుత్వాల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదు.

**మీలో ఆనందానికి హంద్రీనీవానే కారణం..** 2014–19 మధ్యకాలంలో ఇక్కడ ఇరిగేషన్ కోసమే రూ. 70 వేల కోట్లు ఖర్చు చేశాం. ఒక్క రాయలసీమలోనే రూ. 12, 441 కోట్లు ఖర్చు చేశాం. హంద్రీనీవాలో రూ. 4,200 కోట్లు ఖర్చు చేశాం. 10 మీటర్ల నుంచి 16. 5 మీటర్ల వెడల్పు చేశాం. 40 టీఎంసీ నీరు తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సీజన్ లోనే పనులు పూర్తి చేస్తాం. 23 నుంచి 34 ప్యాకేజీలు పనులు పూర్తయ్యాయి. గొల్లపల్లి, మడకశిర బ్రాంచ్ కెనాల్ పూర్తిచేశాం. చెర్లోపల్లి , జీడిపల్లి ప్రాజాక్టులు పూర్తిచేశాం. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం 512 ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. మొత్తంగా 1040 మిషన్లు పనిచేస్తున్నాయి. మొన్నటి వరకూ పుట్టపర్తి చుట్టుపక్కల నీరు కనిపించేది కాదు. ఇప్పుడు ఎక్కడ చూసినా నీరు కనిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఒకప్పుడు ఇక్కడి జనం దిగాలుగా ఉండేవారు. ఇప్పుడు హుషారుగా ఉన్నారు. నీరు అందడంతోనే మీలో ధైర్యం వచ్చింది. అందుకు హంద్రీనీవానే కారణం. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి కుప్పం వరకూ హంద్రీనీవా 770 కిలోమీటర్లు పొడవుంది. ఇది ఆసియాలోనే పొడవైనది.

**ప్రాజెక్టు పూర్తయితే ప్రతి ఎకరాకు సాగునీరు..** ప్రాజెక్టు పూర్తయితే ఫేజ్–1 కింద కర్నూలు జిల్లాలో 77,094, నంద్యాల జిల్లాలో 2,906, అనంతపురం జిల్లాలో 1,18,000 ఎకరాలు... మొత్తం 1,98,000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఫేజ్–2 కింద అనంతపురం జిల్లాలో 33,617, సత్యసాయి జిల్లాలో 1,93,383, కడప జిల్లాలో 37,500, చిత్తూరు జిల్లాలో 1,40,000 ఎకరాలు కలిపి మొత్తం 4,04,500 ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ నీటితో హార్టికల్చర్ పంటలు వేసుకుంటే రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇజ్రాయిల్ దేశంలో అప్పట్లోనే మైక్రో ఇరిగేషన్ తో పంటలు పండించేవారు. ఈ విధానానికి దేశంలో మనమే మొదటిగా శ్రీకారం చుట్టాం. గత ఐదేళ్లలో డ్రిప్ , మైక్రో ఇరిగేషన్ పథకాలు ఇవ్వలేదు. దేశంలోనే 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ కు సబ్సిడీ ఇచ్చేది ఏపీ ప్రభుత్వమే . పోలవరం–బనకచర్ల పూర్తయితే రాష్ట్ర ముఖచిత్రం మారిపోతుంది. 2 వేల టీఎంసీల నీరు గోదావరి నుంచి సముద్రంలోకి పోతోంది. అందులో 300 టీఎంసీ నీరు మనం తెచ్చుకోగలిగితే రాష్ట్రమంతా సస్యశ్యామలం అవుతుంది. ప్రతి ఎకరాకు నీరు అందుతుంది. రైతులు బంగారం పడిస్తారు. ప్రాజెక్టు కోసం రూ. 81 వేల కోట్లు కావాలి. సంకల్పం ఉంటే అదే దారి చూపుతుంది. పోలవరం నుంచి బనకచర్ల వరకూ నీరు తెస్తే నా జీవితం సార్థకమవుతుంది.

**దేశాన్ని రక్షించే సమర్థ నాయకుడు మోదీ..** దేశాన్ని రక్షించే శక్తి ప్రధాని మోదీకి ఉందని ఇటీవల అమరావతి సభలో నేను చెప్పాను. మనదేశం టెర్రరిజానికి వ్యతిరేకం. పహల్గామ్ ఘటనలో ఆడబిడ్డలు, పిల్లల ముందు మగవారిని కిరాతకంగా పొట్టనపెట్టుకున్నారు . తీవ్రవాదానికి ప్రపంచంలో చోటు లేదని ప్రధాని మోదీ చెప్పారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ తో టెర్రరిస్టులను హతం చేసింది. పాకిస్తాన్ మనపై దాడులు చేస్తూ కవ్వింపు చర్యలకు దిగుతోంది. దేశ రక్షణలో భాగంగా మన తెలుగుబిడ్డ మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించింది. అతని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటాం. ఎందరో యువకులు రక్షణశాఖలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉండాలి. వారి పోరాటానికి మద్దతివ్వాలి. ప్రపంచంలో హింసకు తావులేదు. ప్రగతిలో పోటీ పడాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలి కానీ సమస్యలు సృష్టించడం సరికాదు.

**రాష్ట్రమంతటా సంక్షేమ ఫలాలు..** రాష్ట్రంలోని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయి. 63 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నాం. ఇందుకోసం రూ. 33 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి ఇల్లు, మంచినీటి కుళాయి , మరుగుదొడ్లు, కరెంటు, దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. ఇప్పటికే 200కు పైగా అన్నాక్యాంటీన్లు ఏర్పాటు చేశాం. దీపం 2 పథకం కింద 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ. 20 వేలు వేశాం. 16 వేలకు పైగా టీచరు పోస్టులు భర్తీ చేయబోతున్నాం. రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఏడాదిలో మూడు విడతల్లో రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తాం. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15 వేలు అందిస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. భద్రత విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఆడబిడ్డల జోలికొస్తే నేరస్థుల పనిపడతాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి. త్వరలో హెల్త్ డిజిటల్ కార్డులు అందుబాటులోకి తెస్తాం. గుంతల రోడ్లు గత పాలకుల ఎలా పాలించారో చెప్పాయి. ఎన్డీఏ ప్రభుత్వం రాగానే రాష్ట్రమంతటా గుంటలు పూడ్చాం.

**ఉరవకొండలో అభివృద్ధి పరుగులు..** ఉరవకొండకు టెక్స్ టైల్ పార్క్ మజూరు చేస్తున్నాం. గొట్టిపాడు దగ్గర బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తాం. కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నాం. జీడిపల్లి నిర్వాసితులకు వెంటనే పరిహారం అందిస్తాం. 40 వేల ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పునరుద్ధరిస్తాం. రామసాగరం బ్రిడ్స్ ,జీడిపల్లి, భైరవారి తిప్ప , పేరూరు సహా అన్నింటికి ప్రాధాన్యత ఇచ్చి పూర్తిచేస్తాం. చాయాపురం గ్రామాభివృద్ధికి ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తాం.

**పీ4తో పేదరిక నిర్మూలనకు శ్రీకారం..** అభివృద్ధి వికేంద్రీకరణ గురించి ఆలోచిస్తున్నాను. పేదరికం నుంచి అందరినీ పైకి తేవాలి. నేను అవకాశాలను ఉపయోగించుకుని అంచెలంచెలుగా ఎదిగాను. ఎన్టీఆర్, మోదీ, అంబేద్కర్, కలామ్, గాంధీజీ లాంటి వారు కూడా ఒకప్పుడు సామాన్యులే. అంబేద్కర్ కు బరోడా రాజు అండగా నిలబడ్డారు. ఆయనిచ్చిన 12 డాలర్ల డబ్బుతో లండన్ లో లా చేశాడు. రాజ్యాంగం రచించాడు. కలామ్ దేశమే గర్వించదగ్గర లీడర్ గా ఎదిగారు. . ఆయనకు ఒక అయ్యంగార్ అన్ని విషయాల్లో అండగా నిలబడ్డారు.. సమాజంలో పైకొచ్చిన 10 శాతం మంది కింద స్థాయిలో ఉన్న 20 శాతం మందిని ఆదుకోవాలి. 2029 నాటికి పేదరికం లేని సమాజాన్ని తయారుచేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను. ఉగాది రోజున పీ4కు శ్రీకారం చుట్టాం. ఆగస్టు 15 నాటికి 20 లక్షల కుటుంబాల బాధ్యత తీసుకునే మార్గదర్శులను రెడీ చేస్తాం. ఒక మనిషగా సాటి మనిషికి సాయం చేయాలి. ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఎం చంద్రబాబు కోరారు. బంగారు కుటంబానికి ఎంపికైన సాయాపురం గ్రామస్థురాలు పార్వతి మాట్లాడుతూ నాకు నలుగురు పిల్లలు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు. రెండేళ్ల క్రితం కరెంటు షాక్ కొట్టడంతో మా ఆయన ఆరోగ్యం పాడయ్యింది. ఆయన ఏం సంపాదించలేడు. కూలి పనికి వెళ్లి నేనే కుటుంబాన్ని పోషిస్తున్నాను. ఉండటానికి ఇల్లు ఇచ్చి, మా ఆయనకు ఉపాధి కల్పించమని సీఎం గారిని కోరుతున్నాను.

**సీఎం చంద్రబాబు:** పార్వతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఇల్లు కట్టిస్తాం. ఆమె నలుగురు పిల్లలకు ఒకొక్కరికి రూ. లక్ష డిపాజిట్ చేస్తాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఇస్తాం. ఆమెకు ఉపాధి, ఆమె భర్తకు ఉద్యోగం ఇచ్చే బాధ్యత మార్గదర్శులు తీసుకోవాలి.

**అనంతయ్య, మార్గదర్శి..** రూ. 5 వేల పెట్టుబడితో వ్యాపారం మొదలుపెట్టి రూ. 250 కోట్ల టర్నోవర్ స్థాయికి నేను చేరాను. 20 ఏళ్లుగా నేను సేవా కార్యక్రమాల్లో ఉన్నాను. వందలాది కుటుంబాలను బంగారు కుటుంబాలుగా తయారుచేశాను. అలాంటి వారిలో ఒకరు ప్రస్తుత అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్. పార్వతి కుటుంబానికి అన్ని విధాలా సాయం చేస్తాం. ఆమె భర్తకు మా కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగం ఇస్తాం. పిల్లలు ఎంతవరకూ చదువుకున్నా ఆ ఖర్చులు భరిస్తాం.

**రామకృష్ణ, మార్గదర్శి..** ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 1500 మంది విద్యార్థులతో ప్రాజెక్టు చేస్తున్నాం. చాయాపురంలో 15 కుటుంబాలను నేను దత్తత తీసుకుంటాను.

## సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక అజాద్ రోడ్ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న వాసవి జయంతి మహోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన శుక్రవారం అమ్మవారిని సరస్వతీ దేవిగా అలంకరించారు. ఉదయం సుప్రభాత సేవ, మహిళా మతలచే సామూహిక కుంకుమ పూజలు, నీరాజన మంత్రపుష్పాలు, హోమ పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగం జరిగాయి. సాయంత్రం అమ్మవారికి మల్లెపూల అర్చన, సహస్రనామ పారాయణ అనంతరం హారతి, మంత్రపుష్పం జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆర్య వైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( అవోపా) అధ్యక్ష కార్యదర్శులు దేసు సత్య వెంకట రమణ మూర్తి, నంబూరి చలపతి రావు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయ పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మామిడి మురళీకృష్ణ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, కోశాధికారి ఉడత్తు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు సామా వెంకట లక్ష్మీ కాంతారావు, సహాయ కార్యదర్శి బైసాని హయగ్రీవ రావు అన్ని ఏర్పాట్లు చేసారు.

## భారత్ ఆర్మీకి మరిన్ని అధికారాలు..

## రంగంలోకి దిగిన టెరిటోరియల్ ఆర్మీ

**న్యూఢిల్లీ, కలంకౌంటర్ :** భారత్– పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో కేంద్రం తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదికి మరిన్ని అధికారాలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని పేర్కొంది. సైనిక సామర్థ్యం మరింత బలోపేతం చేసేందుకు టెరిటోరియల్ ఆర్మీ అధికారులు, సిబ్బందిని పిలిచే అధికారాన్ని ఆర్మీ చీఫ్కు కల్పించింది. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపింది.

**టెరిటోరియల్ ఆర్మీలో ఎవరుంటారో తెలుసా?**

టెరిటోరియల్ ఆర్మీ భారత సైన్యానికి సహాయక సేవలు అందించే పార్ట్–టైమ్ వాలంటీర్ల రిజర్వ్ ఫోర్స్. సాధారణ సమయాల్లో తమ పనులు చేసుకుంటూ, సైన్యానికి అవసరమైనప్పుడు సేవలు అందిస్తారు. ఇందులో అధికారులు, జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్లు, నాన్–కమిషన్డ్ ఆఫీసర్లు ఇతర సిబ్బంది ఉంటారు. వీరికి సైనికులతో సమాన ర్యాంకులుంటాయి. దేశంలో 50 వేల మంది వరకు గల ఈ సైన్యంలో సచిన్, ధోనీ, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, మోహన్ లాల్ వంటి ప్రముఖులున్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com